ప్రజాశక్తి

శుక్రవారం 5 జనవరి 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నేడు కనిగిరికి చంద్రబాబు రాక



- 'రా..కదిలిరా..' పేరుతో బహిరంగ సభ
- సభకు లక్ష మంది జన సమీకరణ లక్ష్యం
- కనిగిరి అభివృద్ధికి ఐదు గ్యారెంటీలతో ప్రతిపాదన

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

'రా..కదలిరా..' పేరుతో వచ్చే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు స్థాయిలో తలపెట్టిన బహిరంగ సభ శుక్రవారం నాడు కనిగిరిలో జరగనుంది. ఈ సభకు పార్టీ అధినేత చంద్రబాబు హాజరుకానున్నారు. రెండు రోజుల పాటు ఆయన ఇక్కడే ఉంటారు. ఇందుకోసం జిల్లా నేతలు వారం రోజులుగా బహిరంగసభ నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. సభకు జిల్లా నలుమూలల నుంచి లక్ష మంది కార్యకర్తలు, పార్టీ అభిమానులు, ప్రజానీకాన్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కనిగిరి ఇన్‌ఛార్జి ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఇక్కడ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. జిల్లా నేతలూ కనిగిరిలో పర్యటించి అన్ని ఏర్పాట్లూ పర్యవేక్షించారు. పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అన్ని నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలూ బహిరంగ సభను ప్రతిష్టాత్మకంగానే తీసుకున్నారు. నియోజకవర్గాల్లోనూ సమావేశాలు పెట్టి సమీకరణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. జనాన్ని ▶ 2లో

చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఉగ్ర, దామచర్ల

ఏసీబీకి చిక్కిన దర్శి ఎస్ఐ

రూ.20 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం

ప్రజాశక్తి-దర్శి

రూ.20 వేలు లంచం తీసుకుంటూ దర్శి ఎస్ఐ డి.రామకృష్ణ ఏసీబీకి గురువారం పట్టుబడ్డారు. ఏసీబీ నెల్లూరు డీఎస్పీ శ్రీనివాసరావు మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. దర్శికి చెందిన అడ్వకేట్ శేషం రమణయ్య, చిన్న రమణయ్య, వీరి తండ్రి వెంకటేశ్వర్లు ఒక మర్డర్ కేసులో ముద్దాయిలుగా ఉన్నారు. శేషం రమణయ్య, చిన్న రమణయ్యలను రౌడీషీట్‌లో చేర్చారు. గత నెల 14న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రౌడీషీట్లను క్లోజ్ చేయాలని రమణయ్య కౌంటర్ దాఖలు చేయగా కోర్టు ఉత్తర్వుల మేరకు ఎస్‌బి డీఎస్పీలకు ఫైల్ పెట్టాలి. దానికి ఎస్ఐ రామకృష్ణ రూ.20 వేలు లంచం ఇస్తే చేస్తానని చెప్పడంతో ఈ నెల ఒకటిన ఒంగోలు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ ▶ 2లో

ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ

చీరాలలో శిబిరంలోనే పడుకొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

నేలపై పడుకొని అంగన్‌వాడీల నిరసన

24వ రోజుకు చేరిన సమ్మె

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-శింగరాయకొండ

మాట్లాడుతున్న మంత్రి సురేష్

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు మండల పరిషత్ కార్యాలయంలో వైఎస్ఆర్ పెన్షను కానుకలో భాగంగా లబ్ధిదారులకు గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో పెన్షన్ల కోసం టిడిపి నేతలు చుట్టూ తిరిగే జనానికి నేడు ఒకటో తేదీ కల్లా వాలంటీర్లు ఇంటికి తెచ్చి పెన్షను అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం నూతన లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కట్ట శోభారాణి, జడ్‌పి వైస్ చైర్మన్ యన్నాబత్తిన అరుణ, ఒంగోలు ఆర్‌డిఒ కె.విశ్వేశ్వరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నారదముని, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచి తాటిపర్తి వనజ, వైస్‌ఎంపిపి సామంతుల రవికుమార్‌రెడ్డి, డిఆర్‌డిఎ పీడీ వసుంధర, జెసిఎస్ మండల కన్వీనర్ తన్నీరు సుబ్బారావు, యనమల మాధవి, మండల పరిషత్ అభివద్ధి అధికారి షేక్ జమీఉల్లా తదితరులుపాల్గొన్నారు.

కంభం : మండల పరిషత్ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కంభం ఎంపిడిఒ ప్రసాద్, గ్రామ సర్పంచి పల్నాటి బోడయ్య ,ఉపసర్పంచ్ సయ్యద్ కాసిం ,కందులాపురం సర్పంచి తిరుపతమ్మ, ఎంపిపి చేగిరెడ్డి తులసమ్మ ,జడ్‌పిటిసి కొత్తపల్లి జ్యోతి, జెసిఎస్ మండల కన్వీనర్ మున్న, కంభం మండల కో ఆప్షన్ సభ్యులు సలీం,ఎంపిటిసిలు రఫీ, ఆనంద్, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది ,గ్రామ వాలంటీర్లు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మార్కాపురం రూరల్ :** లబ్ధిదారులకు పింఛను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం పురపాలక సంఘం చైర్ పర్సన్, ఎంపీపీ చిర్లంచెర్ల బాలమురళీకష్ణ పోరెడ్డి , వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, చాత రాజుపల్లి అంజమ్మ, కమిషనర్ డి. రవీంద్ర, ఎంపిడిఒ తోట చందన, ఎపిఎం రమేష్ బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు కనిగిరికి చంద్రబాబు రాక

(మొదటిపేజీ తరువాయి)

తరలించేందుకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నారు. చంద్రబాబు పాల్గొనే బహిరంగసభ కావడంతో అందరూ ప్రతిష్టాత్మకంగానే తీసుకొని ముందుకుపోతున్నారు. ఇక్కడ నుంచే జిల్లాలో ఎన్నికల శంఖారావం ప్రారంభించనున్నారు. చంద్రబాబు మధ్యాహ్నం హెలికాప్టర్‌లో వస్తారు. సాయంత్రం బహిరంగ సభ ముగిశాక కనిగిరిలోనే బస చేయనున్నారు. రాత్రికి నేతలతో మంతనాలు, భేటీలు జరగనున్నాయి. ఇక బహిరంగసభకు కనిగిరి నియోజకవర్గం నుంచే 50 వేల మందిని సమీకరించేందుకు పార్టీ ఇన్‌ఛార్జి ఉగ్రనరసింహారెడ్డి సన్నాహాల్లో ఉన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ పార్టీ నేతలు సమావేశాలు పెట్టి సమీకరణపై కేంద్రీకరించారు. అంతేకాకుండా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఓ ఎజెండాను తెరపైకి తెచ్చారు. ఐదు గ్యారెంటీల పేరుతో కొన్ని కీలకమైన అంశాలను ఎన్నుకొని వాటిని సభలో ప్రతిపాదించాలని నిర్ణయించారు. అధికారంలోకి రాగానే వీటిని అమలు చేసేలా చంద్రబాబుతో సభలోనే హామీ పొందేందుకు ఉగ్రనరసింహారెడ్డి సన్నాహాల్లో ఉన్నారు. ఐదు గ్యారెంటీలను పరిశీలిస్తే వెలుగొండ నీటిని కనిగిరి ప్రాంతానికి తేవడం, ఫ్లోరిన్ మహమ్మారి నుంచి ప్రజలను విముక్తి చేసేందుకు ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేసి.. సాగం జలాలు అందించడం, పారిశ్రామిక ఉత్పత్తుల కేంద్రం(నిమ్స్)కు శ్రీకారం, ట్రిపుల్‌ఐటీ కాలేజీ నిర్మాణం, నడికుడి-కాళహస్తి లైను త్వరితగతిన పూర్తిచేయించడం వంటివి ప్రధాన ఎజెండాలుగా ఉన్నాయి. ఇవన్నీ కార్యరూపం దాల్చితే కనిగిరి ప్రాంతానికి అన్ని సమస్యలూ తీరినట్లే. ప్రధానంగా తాగునీటి సమస్యతో పాటు సాగునీటి కష్టాలు దశాబ్దాలుగా వెంటాడుతున్నాయి. నీరే కీలక అంశంగా ఉంది. ఎటువంటి వనరులూ లేవు. మోపాడు రిజర్వాయర్ ఉన్నప్పటికీ ఎగువప్రాంతంలో వర్షాలు లేక ఎక్కువ రోజులు నీరు లేకుండానే ఉంటుంది. సాగునీటి వనరులు లేని నియోజకవర్గంగా ఉంది. బోర్లు ఉన్నా నీరు లేదు. పండ్లతోటలు విస్తారంగా ఉన్నాయి. నీళ్లు లేక వేసవిలో వేలాది ఎకరాలు ఎండిపోతుంటాయి. రైతులు తీవ్ర నష్టాలపాలవుతున్నారు. కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికీ శాశ్వత ప్రణాళికలు గానీ, చర్యలు గానీ లేవు. కరువు ప్రాంతంగా చరిత్ర పుటల్లో నిలిచింది. ఈ ప్రాంతం నుంచి అన్ని వర్గాల ప్రజలు వలస పోయారు. కొందరు కాంట్రాక్టర్లుగా ఎదిగారు. ఎక్కువ మంది కూలీలుగానే జీవనం సాగిస్తున్నారు. ఉపాధి అంటూ ఏమీ ఇక్కడ లేదు. ఇళ్లన్నీ ఖాళీగానే ఉంటాయి. పండుగలు వస్తే వచ్చి పోతుంటారు. ఇక ఫ్లోరిన్ వల్ల పీసీపల్లి మండలంలో ఊళ్లకు ఊళ్లు కిడ్నీల వ్యాధుల బారిన పడి ప్రాణాలు వదులుతున్నారు. రక్షిత నీరు సరఫరా ఒక్కటే ప్రత్యామ్నాయం. ఎన్ని పథకాలు వచ్చినా ఇప్పటికీ జనానికి సురక్షితమైన నీరు అందించలేకపోయారు. ఈ సమస్యను అధిగమించాలి. అన్నిటికీ మించి కరువు దశాబ్దాలుగా వేళ్లూనుకుని ఉంది. ఈ సమస్యకు గతంలో వాటర్‌షెడ్ వంటి పథకాలు అమలుచేసినా ఫలితాలు ఆశించిన స్థాయిలో కనిపించలేదు. నిమ్స్ ఏర్పాటైతే ఉపాధి కల్పన జరుగుతుంది. వాస్తవానికి చంద్రబాబు మూడు ధపాలుగా సిఎంగా ఉన్న హయాంలోనూ ఈప్రాంత అభివృద్ధికి ప్రత్యేకంగా ఏమీ చర్యలు తీసుకోలేకపోయారనే చర్చ కూడా లేకపోలేదు. ఇక బహిరంగ సభాప్రాంగణానికి వెలుగొండ ప్రాజెక్టు సాధన ప్రాంగణంగా పేరు పెట్టారు. కనిగిరి మాజీ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ప్రతిపాదించిన ఐదు గ్యారెంటీలను నిజంగా ఆచరణలోకి తెస్తే దాదాపుగా ఈ ప్రాంతంలో అన్ని సమస్యలూ పరిష్కారం అవుతాయని ప్రజలు భావిస్తున్నారు.

ఎస్‌సి, ఎస్‌టిల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఎస్‌సి,ఎస్‌టి ప్రజల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని ఎస్‌పి మలిక గర్గ్‌ను మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము సుజన్ మాదిగ కోరారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోఎస్‌పిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సుజన్ మాదిగ మాట్లాడుతూ కొంతకాలంగా సోమవారాల్లో జరిగే గ్రీవెన్స్ సమావేశాలు వాయిదా పడ్డాయని, ఎస్‌సి, ఎస్‌టిలపై జరిగే అత్యాచారాల్లో రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా రెండో స్థానంలో ఉందన్నారు. గతంలో భౌతిక దాడులు మాత్రమే ఉండేవని, ఇప్పుడు ఆర్థిక దోపిడీతో పాటు, రాజ్యాంగ హక్కుల్ని కాల రాస్తున్నారని సుజన్ తెలిపారు. అధికారులు ఎస్‌సి, ఎస్‌టిల పట్ల వివక్ష చూపుతున్నారని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్‌పిని కలిసిన వారిలో వివిధ సంఘాల నాయకులు గర్నెపూడి యోహన్, దండేల కష్ణ, ఐజాక్, శేఖర్, అభిషేక్ ఉన్నారు.

ఏసీబీకి చిక్కిన దర్శి ఎస్‌ఐ

(మొదటిపేజీ తరువాయి)

అధికారుల సూచన మేరకు రమణయ్య గురువారం ఎస్‌ఐ రామకృష్ణ లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శుక్రవారం నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. డీఎస్పీ వెంట ఇన్‌స్పెక్టర్లు ఎన్‌ఎస్‌ఎస్ అపర్ణ, శేషు, ఎస్సై ప్రసాద్ ఉన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ప్రకాశంజిల్లా, పెద్దారవీడు మండలం, తంగిరాలపల్లెగ్రామం & (పోస్టు)కు చెందిన పంచకర్ల వెంకటసుబ్బయ్య తండ్రి పాపయ్యకు చెందిన 4580/2019 నెంబర్ గల ఒరిజినల్ దస్తావేజులు దొనకొండ నుండి కొచ్చర్లకోటకు ఆటోలో వెళుతుండగా పోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ కింది అడ్రస్ కు తెలియజేయగలరు.

మా చిరునామా
పంచకర్ల వెంకటసుబ్బయ్య
తండ్రి పాపయ్య
తంగిరాల పల్లె గ్రామం, పోస్టు
పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా
Cell : 9652253658

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: మార్కాపురం
ఎస్.ఓ.పి. 8/23

గర్రె సరస్వతి వగైరాలు .... పిటీషనర్లు
వర్సెస్
నిల్ .... రెస్పాండెంట్

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు ఎస్.ఓ.పి.లో పిటీషనర్లు భర్త మరియు తండ్రి గారైన గర్రె చిన్న వెంకటేశ్వర్లు గిద్దలూరు కోర్టులో డిక్రీ పొంది... డిక్రీ అమౌంట్‌ను కోర్టు డిపాజిట్‌లో ఉండగా ఇ.పి. 159/16 ఇన్ ఓ.ఎస్. 46/14 క్రింద దాఖలు చేయున్నారు. తదుపరి 31-10-2020న పైన తెలిపిన గర్రె చిన్న వెంకటేశ్వర్లు చనిపోయినాడు. పై పిటీషనర్లు సక్సేషన్ సర్టిఫికెట్ కొరకు పై తెలిపిన కోర్టులో ఎస్.ఓ.పి. 8/23గా దాఖలు చేసియున్నారు. సక్సేషన్ సర్టిఫికెట్ పొందుటకు రూ. 1,15,148/-లు షెడ్యూలుగా ఉన్నది. ఇందు విషయమై ఎవరికైనా ఆక్షేపణలు ఉన్నచో 25-01-2024న ఉదయం 10:00 గంటలకు పై కోర్టులో స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున పై సక్సేషన్ ఎస్.ఓ.పి.ని ఘనమైన కోర్టు వారు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 25-01-2024
పైడిమర్రి రామచంద్ర
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లాజడ్జి: మార్కాపురం
ఎం.వి.ఓ.పి. 13/2021

బిట్వీన్:
బొమ్మినేని నాగశేఖర్ .... పిటీషనర్
వర్సెస్
కులిమద్ది చిన్న కాశయ్య మరియు ఇద్దరు ఇతరులు ...... రెస్పాండెంట్లు

టు,
కె.సుబ్బారావు, తండ్రి: లక్ష్మయ్య, నివాసం: పిడతలపూడి గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా- 523226. (ఆర్2)

పైన తెలిపిన ఎం.వి.ఓ.పి. 13/2021 నందు 2వ ప్రతివాది అయినటువంటి కె.సుబ్బారావు పైన పై కోర్టు నందు పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 2వ ప్రతివాది కోర్టుకు హాజరుపడి ఉండలేదు. దరిమిలా పై కేసును 15-01-2024వ తేదీన వాయిదా వేసియున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు శ్రీయుత కోర్టు వారి ఎదుట నీవుగానీ నీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 15-01-2024
మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

I.A. నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 610/2022
O.S.No. 40/2022

పాపసాని చెన్నకేశవ రెడ్డి - పిటిషనరు / వాది
Vs
పాపసాని పాపిరెడ్డి,
వగైరా - రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To,
R4) **నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి,**
తండ్రి లేట్ **చెన్న కేశవులు రెడ్డి,**
R5) **నాగిరెడ్డి బాల చెన్నారెడ్డి,**
తండ్రి లేట్ **చెన్న కేశవులు రెడ్డి,**
R6) **నాగిరెడ్డి లక్ష్మి నరసమ్మ,**
తండ్రి లేట్ **చెన్న కేశవులు రెడ్డి,** పై వారందరి నివాస అడ్రస్సు: చింతలపాలెం గ్రామం, శంఖవరం పోస్టు, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు కేసులోని పిటిషనరు అసలు కేసును మీపై బాగపంపిణీ కొరకు వేసియుండి అందులో భాగంగా అసలు వాజ్యం పరిష్కారం అయ్యేంత వరకు ముందస్తుగా దావా/పిటిషను షెడ్యూలు ఆస్తులను ఇతరులకు ఎటువంటి అన్యాక్రాంత పరాధీనములు జరుపకుండా నివారించమని కోరుచూ పై పిటిషన్‌ను దాఖలు పరచగా మీకు పై కోర్టు వారు పంపించిన నోటీసులు జారీ కానందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని సదరు పిటిషన్‌ను **తేది: 08-02-2024 నకు** వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 08-02-2024** న **ఉదయం గం॥ 10.30 నిముషములకు** మీరు స్వయంగా గాని లేక మీ తంపు న్యాయవాది ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరు పడి మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల పై కోర్టులోని పై వాజ్యం మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆదేశానుసారం
ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డి. హెచ్.ఆర్.తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం: 31/2017

షేక్ గోగులపల్లి ఖాదర్ వలీ మరియు ఒకరు ... వాదులు
వర్సెస్
షేక్ గోగులపల్లి ఖాదర్(డైడ్)వగైరాలు. ....ప్రతివాదులు

టు,
షేక్ గోగులపల్లి బీబీజాన్(డి.4),భర్త లేటు గోగులపల్లి జిలాని బాషా, నవాబు మిట్ట, పొదిలి టౌన్, పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.
అనువారికి,

పై నంబరు దావాలో మీ హాజరు నిమిత్తం పైకోర్టు వారు నీకు నోటీసులు పంపించినను జారీ కానందున శ్రీ కోర్టు వారు నీ నోటీసు నిమిత్తం వాయిదా తేదీ: 12-01-2024 ది అయి ఉన్నది. కావున పై తేదీన ఉదయం 10:30 గంటలకు నీవు స్వయంగా గాని, ప్లీడర్ గారి ద్వారా కానీ శ్రీ కోర్టు ఎదుట హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో నీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ 12-01-2024
దరిశి
తేదీ: 04-01-2024
ఇట్లు
ఎంవి రమణ కిషోర్,
బికాం,ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్ మరియు నోటరీ దరిశి, పొదిలి,
సెల్ :9948139224

దావాసమను
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No. 40/2022

పాపసాని చెన్నకేశవ రెడ్డి - వాది
Vs
పాపసాని పాపిరెడ్డి, వగైరా - ప్రతివాదులు

To,
D4) **నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి,**
తండ్రి లేట్ **చెన్న కేశవులు రెడ్డి,**
D5) **నాగిరెడ్డి బాల చెన్నారెడ్డి,**
తండ్రి లేట్ **చెన్న కేశవులు రెడ్డి,**
D6) **నాగిరెడ్డి లక్ష్మి నరసమ్మ,**
తండ్రి లేట్ **చెన్న కేశవులు రెడ్డి,** పై వారందరి నివాస అడ్రస్సు: చింతలపాలెం గ్రామం, శంఖవరం పోస్టు, కనిగిరి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు కేసులోని వాది పై దావాలోని షెడ్యూలు ఉమ్మడి కుటుంబ ఆస్తులని సదరు షెడ్యూలు ఆస్తులలో తనకు రావలసియున్న వాటాను తనికి ఇప్పించవలసినదిగా కోరుచూ పై కేసును దాఖలు పరచగా పై కోర్టు వారు మీకు పంపించియున్న నోటీసులు మీకు జారీ కానందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియపరచమని పై కేసును **తేది: 08-02-2024 నకు** వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 08-02-2024 న ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరు పడి మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆదేశానుసారం
ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
డి. హెచ్.ఆర్.తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 370 / 2022
A.S.No. 12 / 2022

దాసరి రాఘవయ్య - పిటిషనరు / అప్పిలెంటు
Vs
దాసరి జయమ్మ,
వగైరాలు - రెస్పాండెంట్లు / రెస్పాండెంట్లు

To,
R4) **చెలికిచెర్ల వరకుమార్,** తండ్రి లేట్ **గోవిందయ్య,**
R5) **చెలికిచెర్ల అశోక్ కుమార్,** తండ్రి లేట్ **గోవిందయ్య,**
R6) **చెలికిచెర్ల లక్ష్మి కుమారి,** తండ్రి లేట్ **గోవిందయ్య,**
ప్రసారభారతి ఎలిమెంటరి స్కూలు దగ్గర, కొత్తపేట, కనిగిరి పట్టణం మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు కేసులోని అసలు అప్పీలులోని రెండవ రెస్పాండెంటు అయిన చెలికిచెర్ల గోవిందయ్య చనిపోయినందున అతనికి మీరు వారసులుగా ఉన్నందున మిమ్ములను సదరు అప్పీలులో పార్టీలుగా చేర్చమని పిటిషనరు పై పిటిషను దాఖలు పరచగా కోర్టు వారు పంపించియున్న నోటీసులు మీకు జారీ కానందున పై కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని పై కేసును **తే29-1-2024ది**నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు **తే29-1-2024 ది ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట హాజరుపడి మీరు తెల్పుకోవలసిన ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల సదరు వాజ్యము మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆదేశానుసారం
ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనరు తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పొర్లు దండాలతో కార్మికుల నిరసన

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

సమ్మెలోభాగంగా మున్సిపల్ కార్మికులు పొర్లు దండాలు పెడుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు సోమయ్య మాట్లాడుతూ మున్సిపల్ ఒప్పంద కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని గత పది రోజులుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. చర్చల పేరుతో కార్మికుల అవమానపరస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించక పోగా అన్ని సమస్యలు పరిష్కరించామని అయినప్పటికీ కార్మికులు సమ్మె చేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు ఆయన ఆరోపించాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కె. సుబ్బరాయుడు, మార్కాపురం యూనియన్ సెక్రటరీ గొట్టం హరికష్ణ,

గిద్దలూరులో వంటావార్పు నిర్వహిస్తున్న కార్మికులు

మార్కాపురంలో నిరసన తెలుపుతున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులు ఇమామ్ సాహెబ్, సలాం ఖాన్ ఆరేపల్లి రమణ, బ్రహ్మం, శ్రీనివాసులు, ,టి.శ్రీనివాసులు, మహేష్ పాల్గొన్నారు.

చీమకుర్తి : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు కార్మికులకు మద్దతుగా మాట్లాడారు. కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్టా నాగయ్య, యూనియన్ నాయకులు పి.ఏడుకొండలు, కోటేశ్వరరావు, యోహాన్,

చీమకుర్తిలో మాట్లాడుతున్న కంకణాల ఆంజనేయులు

పద్మ, కోటేశ్వరి, విజయ్, కల్యాణి, సురేఖ, చెన్నమ్మ, రామాంజి,పేతురు తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు వాంటా వార్పు చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి.నాగయ్య మురళి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కార్మికులు గత పది రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించలేదన్నారు. సమస్యలు పరిష్కరించ కుండా బెదిరింపులకు దిగుతున్నారని విమర్శించారు. బెదిరింపులకు సమ్మె విరమించేది లేదన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు రవి, వెంకటయ్య, రోజమ్మ, చంటయ్య, పుష్పరాజ్, రవణమ్మ పాల్గొన్నారు.

సిఐటియు నాయకుడికి నోటీసు

యర్రగొండపాలెం : సిఐటియు జిల్లా కార్యదర్శి డికెఎం.రఫికి ఎస్ఐ వెంకట రాజేష్ నోటీసు అంజదేశారు. ఈ నెల 5న మధ్యాహ్న భోజన కార్మికులు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమంలో పాల్గొనవద్దంటూ ముందస్తు నోటీసు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ నోటీసులు జారీ అందజేశారు.

టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్‌గా మల్లికార్జునశర్మ

మార్కాపురం : టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్‌గా మార్కాపురం పట్టణానికి చెందిన మాధవరం మల్లికార్జునశర్మ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు ద్వారా గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయి. తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ టిడిపి బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా మల్లికార్జునశర్మ తెలిపారు.

'పిఎం జన్‌మన్'పై అవగాహన

యర్రగొండపాలెం : మండల పరిధిలోని గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెం గ్రామ పంచాయతీల పరిధిలోని రిజన గూడేలలో పిఎం జన్ మన్ పథకంపై అవగాహన సదస్సులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిపిఒ నాగేశ్వరరావు ప్రసాద్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో భాగంగా అందరికీ పక్కా ఇల్లు, వైద్యం, విద్య, ఇంటింటికి మంచినీటి సదుపాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ స్పెషల్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ మరియకుమారి, గంజివారిపల్లి సర్పంచి దుగ్గెంపూడి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

గుమ్మా రాజయ్యకు అవార్డు

యర్రగొండపాలెం : యర్రగొండపాలెంనకు చెందిన గుమ్మా రాజయ్యకు మహారాష్ట్రకు చెందిన ఏక్తా ఫౌండేషన్ సంఘటన్ సంస్థ ఆన్‌లైన్ ద్వారా సావిత్రి బాయి జ్యోతిబాపులే రాష్ట్రీయ గౌరవ్ సమ్మాన్ అవార్డు-2024 అవార్డును అందజేసింది. ఈ సందర్భంగా గుమ్మా రాజయ్య మాట్లాడుతూ గోళ్ళవిడిపి గ్రామంలో వయోజనులైన నిరక్ష రాస్యులకు స్త్రీ, పురుషులకు అక్షర ప్రకాశం, అక్షర సంక్రాతి, నిరంతర విద్యా కేంద్రాలలో స్వచ్ఛందంగా పనిచేసి వారికీ చదవడం రాయడం నేర్పించినట్లు తెలిపారు. వారిచేత ఓపెన్ స్కూల్ పరీక్షలు రాయించి సర్టిఫికెట్లు ఇప్పించినట్లు తెలిపారు. 40 మంది బాల బాలికలకు విద్యా బుద్దులు నేర్పించి సంక్షేమ వసతి గహాలలో చేర్పించామన్నారు. అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉందని రాజయ్య తెలిపారు.

పూర్ణచంద్రరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

టిడిపి సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. ఒంగోలులోని ఆయన నివాసంలో పూర్ణచంద్రరావును కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యనారాయణ కూడా తన తండ్రి పూర్ణచంద్రరావుకు శుభాకాంక్షలు తెలియజేసారు. శింగరాయకొండలోని సాయిబాబా దేవస్థానంలో దామచర్ల పూర్ణచంద్రరావు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, మించల బ్రహ్మయ్య, నక్క బ్రహ్మేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సందానిబాషా, షేక్ బచ్చే, కల్లగుంట నరసింహ, సుదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు.

పూర్ణచంద్రరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

కొండపి : టిడిపి సీనియర్ నాయుకుడు దామచర్ల పూర్ణచంద్రరావు పుట్టిన రోజు సందర్భంగా టిడిపి నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎఎంసి మాజీ చైర్మన్ జి.రామయ్యచౌదరి, టిడిపి నాయకులు వసంతరావు, దామా మురళి, ఎన్.సుబ్బరామయ్య, కాలేషా, చింతల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు ఫీజులను నియంత్రించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

ప్రాక్టికల్స్ పేరుతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.జీవన్ కుమార్ డిమాండ్ చేశాడు. గిద్దలూరులో ప్రైవేటు జూనియర్ కళాశాలల నిర్వాహకులు ప్రాక్టికల్స్ పేరుతో ఒక్కో విద్యార్థి నుంచి రూ.4500 అదనపు ఫీజు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు తెలిపారు. అదనపు ఫీజు గురించి ఎవరికైనా చెబితే ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ చేస్తామని విద్యార్థులను బెదిరింపులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. జిల్లా

మాట్లాడుతున్న జీవన్ కుమార్

అధికారులు జోక్యం చేసుకొని ,పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలన్నారు. అదనంగా ప్రాక్టికల్ ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తాటిచర్ల గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

ప్రజాశక్తి-కొమరోలు

మండల పరిధిలోని తాటిచర్ల గ్రామంలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మాజీ ఎంపిటిసి ముత్తుముల సంజీవ రెడ్డి, టిడిపి మండల పరిశీలకురాలు ఝాన్సీ, మాజీ ఎంపీటీసీ

స్థానికులతో మాట్లాడుతున్న ముత్తుముల అశోక్‌రెడ్డి

బోనేని జయలక్ష్మి, ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమలరెడ్డి, గోడి ఓబులరెడ్డి, తాటిచర్ల గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నపురెడ్డి మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండల పరిధిలోని నాగంపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన ఓవ్యక్తి ఎస్ఐ బ్రహ్మనాయుడు అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 38 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నాడు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

టివిఎక్స్‌ఎల్ వాహనాన్ని బైకు ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాల య్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని సీతారామపురం కొష్టాలు సెంటర్ వద్ద గురువారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని గడియాపూడి కాలనీకి చెందిన వెలుగొండ సత్యం టివిఎక్సెల్ వాహనంపై కొష్టాలు సెంటర్ వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో వేణు అనే వ్యక్తి బైకు ఒంగోలు నుంచి మద్దిపాడు వైపు వెళ్తూ ఢీకొన్నాడు. దీంతో వేణు తలకు బలమైన గాయాలయ్యాయి. సత్యంకు స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

స్టడీ మెటీరియల్ అందజేస్తున్న రోటరీక్లబ్ నాయకులు

స్టడీ మెటీరియల్ అందజేత

చీమకుర్తి : రోటరీక్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ అందజేశారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువాకరం స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ కె. శివాజీ మాట్లాడుతూ విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చినవెంకటేశ్వర్లు, వీరారెడ్డి, మాజీ కార్యదర్శి పరాంకుశం శ్రీనివాసమూర్తి,ప్రధానోపాధ్యాకయులు వీరాస్వామి, ఉపాధ్యాయులు నల్లూరి వెంకటేశ్వరరావు, దాసరి సుబ్బారావు,రవి పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

పెద్దదోర్నాల : మండల పరిధిలోని రామచంద్ర కోట, చింతల అగ్రహారం, కటకానిపల్లి గ్రామాలలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసినట్లు శివ మణికంఠ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం రావి క్రింది లక్ష్మీ నరసింహారావు గురువారం తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రామచంద్ర కోటలో 8 కనెక్షన్లు, కటకాని పల్లి గ్రామంలో 14, చింతల అగ్రహారం గ్రామంలో 9 కనెక్షన్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వేణుగోపాలరావు, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, గ్యాస్ ఏజెన్సీ సిబ్బంది నళిని, ధీరజ్, లోహిత, ఉదయ్, సూరవరం గండి వీరారెడ్డి, అంబటి అల్లూరి రెడ్డి, ఎఒ జవహర్‌లాల్ నాయక్ పాల్గొన్నారు.

వరిపైరు పరిశీలన

కొత్తపట్నం : కొత్త పట్నం గ్రామంలో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో సాగు చేసిన ప్రకతి వ్యవసాయాన్ని ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, వైఎస్ఆర్ క్రాంతి పథకం జిల్లా సమైక్య కార్యనిర్వాహక సభ్యులు శుక్రవారం సందర్శించారు. రైతులు పటపు. సురేష్ , పట్టపు ప్రవీణ్ ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసి వరి పైరును పరిశీలించి రైతుల అనుభవాలను అడిగి తెసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సూరెన్స్ డిపిఎం కష్ణకుమారి,జండర్ యాంకర్ పర్సన్ ఆది ఆదిశేషు , ఎపిఎం రజియా సుల్తానా బేగం, ప్రకతి వ్యవసాయ సిబ్బంది వికాస్ రెడ్డి, మహేష్ రెడ్డి , నరసింహులు పాల్గొన్నారు.

ఎంఆర్‌సి భవనం వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి - భట్టిప్రోలు

విద్యా శాఖలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అనేక మంది సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళనలో భాగంగా స్థానిక ఎంఆర్‌సి వద్ద నిరసన చేపట్టారు. ఉద్యోగులకు అవసరమైన ఎంటిఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రింకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం ఇవ్వాలని, సర్వశిక్ష అన్ని విభాగలలో పని చేసే ఉద్యోగులను రెగ్యులర్ చెయ్యాలని, వేత్తనంతో కూడిన మెడికల్ లీవ్ మంజూరు చెయ్యాలని, ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. ఆందోళనకు యూటీఫ్, పిఆర్‌టియు, ఎస్టీయు మద్దతు తెలిపారు.

కిరణ్‌కుమార్‌ను అభినందిస్తున్న లోకేష్

బ్రాహ్మణ సమితి కన్వీనర్‌గా కిరణ్

ప్రజాశక్తి - అద్దంకి

టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి బాపట్ల పార్లమెం టు కన్వీనర్ కిరణ్ కుమార్‌ను నియ మించడంపట్ల ఎం ఎల్‌ఎ గొట్టిపాటి రవికుమార్ అభి నందించారు. తనను ఎంపిక చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు కిరణ్ కుమార్ ధన్యవాదంలు తెలిపారు. గతంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ఆర్గనైజర్‌గా పనిచేసిన అనుభవం ఉన్నదని తెలిపారు. తనకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు సాయినాధశర్మకి, బ్రాహ్మణ సాధికారిక సమితి రాష్ట్ర కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్‌కు, ఈమని సూర్య నారాయణకి, కుసుమకి, టివి శ్రీరామమూర్తికి ధన్యవాదాలు తెలిపారు. చంద్రబాబు, యువనేత లోకేష్ ఆదేశాలకు టిడిపి బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

పోలింగ్‌కేంద్రాలు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పూడివాడ గ్రామం లోని పోలింగ్ స్టేషన్లను రేపల్లె ఆర్‌డిఒ హేలా షారోన్ గురువా రం పరిశీలించా రు. పోలింగ్ స్టేషన్లలో కనీస వసతులు, తీసుకోవలసిన చర్యలపై సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు ఎం ప్రమీల, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉరితాళ్లతో అంగన్‌వాడీల నిరసన

నిజాంపట్నంలో దున్నపోతుకు అర్జీ ఇస్తున్న అంగన్‌వాడీలు

రేపల్లెలో ఉరితాళ్లతో అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

అంగన్‌వాడీ కార్యకర్తలపై రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు నిరసనగా మెడకు ఉరితాళ్ళు పెట్టుకుని గురువారం నిరసన తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కె రఘాన్ని మట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులకు పాల్పడుతుందని అన్నారు. అంగన్‌వాడి సమస్యలు పరిష్కరించకుండా 5తేదీ సమ్మె విరమించి డ్యూటీలోకి రావాలని, లేకపోతే చర్యలు తీసుకుంటా మంటూ బెదిరిస్తూన్నారని అన్నారు. 6నుంచి జిల్లా కేంద్రాల్లో నిరాహారదీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపు ధోరణులు మానుకుని అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయు పల్లపట్ల అధ్యక్షురాలు వై మేరీమణి, నాయకులు జ్యోతి, నిర్మలజ్యోతి, రాజ్యలక్ష్మి, లావణ్య, నాగమణి, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

అద్దంకి : జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ముద్దు నిద్రలో ఉందని, ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు నాయకురాలు జి శారద డిమాండ్ చేశారు. తహశీల్దారు కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె 24వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా వివిధ రూపాల్లో నిరసన ప్రదర్శన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటని అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. కార్యక్రమంలో ఎం అనిత, శారద, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్‌వాడీల సమస్య పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని, అంగన్‌వాడీలకు సిపిఎం పూర్తి మద్దతు తెలియజేస్తుందని సిపిఎం జిల్లా నాయకులు రాయండి వినోద్‌బాబు అన్నారు. 26రోజులు గా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్పొరేట్ సంస్థలకు రూ.లక్షల కోట్లు ఉచితంగా ధారాధాతత్వం చేసే జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీలు అడుగుతున్న కొద్దిపాటి సమస్యలను కూడా పరిష్కరించలేకున్నాడాని ప్రశ్నించారు.

కొల్లూరు : తమ హక్కుల సాధన కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం సమ్మె నిర్వహించారు. కలెక్టర్ తమ సమస్యలను పరిష్కరించకుండా విధులకు హాజరు అవ్వాలని జీఒ ఇవ్వడానికి నిరసనగా జీఒ కాపీలను తగలబెట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు, అంగన్‌వాడి లీడర్స్ సౌభాగ్య లక్ష్మి, నీరజ, బాల, కాశి పాల్గొన్నారు..

కారంచేడు : అంగన్‌వాడి కార్యకర్తలు సమ్మెలో భాగంగా మండలంలోని కొడవలివారిపాలెం పంచాయతీ వద్ద గురువారం ఆందోళన చేశారు. సమ్మెకు టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అంగన్‌వాడీ మహిళలకు అన్యాయం చేస్తుందని టిడిపి నాయకులు ఆరోపించారు. పోరాటానికి సిఐటియు జిల్లా నాయకులు పి కొండయ్య, టిడిపి నాయకులు కొసరాజు సురేంద్రబాబు, కొడాలి బుజ్జి చౌదరి, పూర్ణచంద్రరావు, కొడాలి వాసు, కొడాలి ఆదినారాయణ, శృంగవరం పూర్ణచంద్రరావు, కొడాలి రామ్మోహనరావు, కుమ్మరి శ్రావణ్ కుమార్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడి యూనియన్ లీడర్లు అనిత, క్రీస్తు రాజ్యం, కళ్యాణి, హఫీజ, శ్రీదేవి, జ్యోతి, శివలీల, కృష్ణ, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

పర్చూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, బి చినదాసు, ముట్టే డేవిడ్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించటంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా దున్నపోతుకు వినతిపత్రం అందజేశారు. 24రోజులుగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి చలనం లేదని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఉషా మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపు దిగుతుందని అన్నారు. 5తేదీలోపు విధులో చేరకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ల ద్వారా బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. చేతకానివాళ్లే బెదిరింపులకు పాల్పడతారని అన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు రాజేశ్వరి, గాయత్రి, నాగదేవత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

చెరుకుపల్లి : అంగన్‌వాడి కార్యకర్తలు ఉరి తాళ్లతో గురువారం నిరసన తెలిపారు. 5తేదీలోగా విధుల్లో చేరకపోతే తొలగిస్తామన్న ప్రభుత్వ బెదిరింపులకు ఉరితాళ్ళతో నిరసన తెలిపారు. 24రోజులుగా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తుందని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు, అంగన్‌వాడీ కార్యకర్తలు శిరీష, మల్లీశ్వరి, చైతన్య, సంతోష్ కుమారి పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : ఎన్ని ఇబ్బందులు వచ్చినా డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు వెనుకంజ వేసేది లేదని అంగన్‌వాడీ కార్యకర్తలు భీష్మించుకు కూర్చున్నారు. మండలంలోని పూసపాడు అడ్డరోడ్డు సెంటర్లో నిరసన తెలిపారు. గ్రామాల్లో ప్రజల మద్దతు కూడగట్టుకుని ఉధ్యమం ఉధృతం చేస్తామని అన్నారు. 5వ తేదీలోపు విధులకు హాజరు కాని ఎడల తగు చర్య తీసుకుంటామని కలెక్టర్ల ద్వారా జీఓలు విడుదల చేయడం సిగ్గుచేటని అన్నారు. ఈ జీఓలు వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో అంగన్‌వాడీలు ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని తెలిపారు. పూసపాడు అడ్డరోడ్డు సెంటర్ టిడిపి నాయకులు కరణం రమేషు బాబు, యార్లగడ్డ రామకృష్ణ, నవ్వులూరి శ్రీనివాసరావు, దండా రామకృష్ణ, రైతు సంఘం నాయకులు బొగ్గవరపు శంకర్రావు శీతల పానియం ఇచ్చి సంఘీభావం తెలిపారు. సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్లు బిక్కి సరళ, భారతి, జ్యోతి, కుమారి, అంజలీదేవి, అనురాధ, రేవతి, థెరిసా, రాధా, లత, శ్రీదేవి, రమాదేవి, పద్మావతి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీ కార్యకర్తలను వైసిపి ఇన్చార్జి వరికుట్టి అశోక్ బాబు పలకరించారు. అంగన్‌వాడీల సమస్యలు న్యాయమైనవేనని అన్నారు. తనకు వినతి పత్రం రూపంలో అందజేస్తే సిఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారని హామీని ఇచ్చారు. ఎవరైనా అర్హత కలిగి అందనివారు ఉంటే అందే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు.

వేమూరు : అంగన్‌వాడీ కార్యకర్తలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ నిరాహార దీక్షలు చేపడితే కలెక్టర్ విధుల్లో చేరాలని ఆంక్షలు విధిస్తూ జీఓలు జారీ చేయటం ఏమిటని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రశ్నించారు. కలెక్టర్ విడుదల చేసిన జీఓ కాపీలను గురువారం దగ్ధం చేశారు. ఆందోళనకు యుటిఎఫ్, ఎస్‌టియు, పిఆర్‌టియు సంఘాలు సంయుక్తంగా రూ.5వేల ఆర్థిక సహాయన్ని చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు సురేష్ కుమార్ పాల్గొన్నారు.

అద్దంకిలో మోకాళ్లపై అంగన్‌వాడీల నిరసన

కొల్లూరులో కలెక్టర్ ఆర్డర్ దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు

మున్సిపల్ కార్మికుల భిక్షాటన

బిక్షాటన చేస్తున్న మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు పట్టణంలో గురువారం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. కార్మికులు గత నెల 20నుండి సమ్మె చేస్తున్నా జగన్ ప్రభుత్వంలో కనీస చలనం లేదన్నారు. ఇంజనీరింగ్ కార్మికులను వీధిపాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంతో మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికుల యూనియన్ నాయకులు జరిపిన చర్చలు విఫలం చెందడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో సమ్మెకు వెళ్లినట్లు మునిసిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు హరిబాబు తెలిపారు. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో అధికారం చేపట్టిన వెంటనే పరిష్కరిస్తానని చేసిన వాగ్దానం నాలుగున్నరేళ్ళైనా అమల జరగలేదని అన్నారు. ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, సమాన పనికి సమాన వేతనం ఇచ్చి కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

అద్దంకి : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాద యాత్రలో చేసిన హామీలను నిలబెట్టుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తంగి రాల వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద గత పది రోజుల నుండి నిరవధిక సమ్మెలో ఉన్న మున్సిపల్ కార్మికుల నుద్దేశించి ఆయన మాట్లాడారు. సిఐటియు నాయకులు పి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమ్మెలో కొనసాగుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదన్నారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు పి ఆదాం, కార్మికులు భీష్మ, మహిళా కార్మికులు అంజమ్మ పాల్గొన్నారు.

అద్దంకిలో ఉరితాళ్లతో నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

24వ రోజు కొనసాగిన

అంగన్‌వాడీల సమ్మె

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

ఐసిడిఎస్‌కు బడ్జెట్ కేటాయింపులు తగ్గించటం దుర్మార్గమని తెలుగు నాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత విమర్శించారు. ఒంగోలు కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 24వ రోజుకి చేరుకుంది. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా నాయకురాలు కె.హేమీమా అధ్యక్షత వహించారు. సమ్మెకు తెలుగు నాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత మద్దతు తెలిపి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్‌కు నిధులు తగ్గించడం దుర్మార్గమన్నారు. గత 24 రోజులుగా అంగన్‌వాడీలు రోడ్లపైకి వచ్చి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతుంటే దున్నపోతుపై వాన పడినట్లు ప్రభుత్వం వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదర అన్నపూర్ణ, సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి తంగిరాల మహేష్, ఉపాధ్యక్షుడు ఎస్‌డి.హుస్సేన్ యూనియన్ నాయకులు కె.శ్రీదేవి, పద్మ శేషమ్మ, మౌలిక ,రాజేశ్వరి, గౌసియా, కోటేశ్వరి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వెలిగండ్లలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

వెలిగండ్ల : అంగన్‌వాడీల సమ్మెకు సిఎస్ పురం మండల యుటిఎఫ్ శాఖ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ సీనియర్ నాయకుడు వీరాంజనేయులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి వెంకట్రావు, పాదుషా, కొండయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు రాయల మాలకొండయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ నాయకులు పెద్దక్క, నారాయణమ్మ, విజయలక్ష్మి, మమత, కాశమ్మ, రమాదేవి, అరుణ, సలోమి, తిరుపతమ్మ, కవిత పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు మల్లేశ్వరి, సుభాషిణి, నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, సుబ్బులు, సునీత, అరుణ, జయమ్మ, నాగరాజ కుమారి, సుబ్బులు, పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

కొండపి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం, అంగన్‌వాడీలు పాల్గొన్నారు .

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆంజనేయులు, ఆదిలక్ష్మి, అంగన్‌వాడీలు ధనలక్ష్మి, జయప్రద, రజిని తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్ : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు స్వర్ణ, మున్నా మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోసం 24 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వ పట్టించుకోక పోవడం దారుమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు తదితకెలె పాల్గొన్నారు.

కంభం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ బాషా, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలోనున్న అంగన్‌వాడీలకు కలెక్టర్ బెదిరింపులు లేఖలు ఇవ్వడం అన్యాయమని యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అజిత, తిరుపతమ్మ తెలిపారు. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అనంతరం బొడ్డు రాయి సెంటర్‌లో కలెక్టర్ ఇచ్చిన బెదిరింపు లేఖలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి తాండవ రంగారావు, రైతు సంఘం నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఉప్పు మోహన్‌రావు, నాగజ్యోతి, బాలమ్మ, ప్రశాంతి, వెంకటరమణ, నాగమణి, వాణి, సుజాత, సుబ్బమ్మ పాల్గొన్నారు.

మార్కాపురం : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు సయ్యద్ సాధిక్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, జనసేన పార్టీ నాయకులు పేరూరి రమేష్, షేక్ కాశింవలి, షేక్ కాశిం, షేక్ హుస్సేన్, కాశిం, సునీల్ పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తమకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు. అంగన్‌వాడీల సమ్మెకు రైతు సంఘం మండలకార్యదర్శి జి.బసవపున్నయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకుడు టి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. అంగన్‌వాడీల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి. కొండారెడ్డి, పిసి.కేశవరావు, పిసిసి సభ్యులు పిల్లి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుజాత, సీత, రజిని, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, సౌందర్య, రామసుబ్బులు, డివైఎఫ్ఐ నాయకుడు నరేంద్ర, ఐద్వా నాయకులు బషీరా, శాంతకుమారి, ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు వేల్పుల రాజశేఖర్, షేక్ హల్గోజి మస్తాన్, బలసాని కోటేశ్వరావు పాల్గొన్నారు.

ఒంగోలు మాట్లాడుతున్న సునీత

కనిగిరిలో మాట్లాడుతున్న జివి.కొండారెడ్డి

కొండపిలో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

కొనకనమిట్ల : ప్రజాశక్తి 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొనకనమిట్ల ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ బాలయ్య, డాక్టర్ సురేఖ గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి మండల అధ్యక్షులు పివి కొండయ్య, గనివెనపాడు సర్పంచి పాలూరి వెంకటేశ్వర్లు, కొనకనమిట్ల ప్రజాశక్తి విలేకరి బాలనరసయ్య, టిడిపి కొనకనమిట్ల గ్రామ అధ్యక్షుడు వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్‌సి సెల్ మండల మాజీ నాయకులు పందిటి ఏసేబు, ఉపసర్పంచి చిరుగూరి ప్రభాకరరావు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్ర' ఆటల పోటీలు

కొత్తపట్నం : మండల పరిధిలోని గమండ్లపాలెంలో ఆడుదాం ఆంధ్ర పోటీలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రికెట్ పోటీలను ఎంపిడిఒ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొని ప్రతిభ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి బాల చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, రాజుపాలెం పంచాయతీ కార్యదర్శి వంశీ ,పిఇటిలు ,గ్రామ నాయకులు ,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సామగ్రి అందజేస్తున్న దాతలు

హాస్టల్‌కు సామగ్రి అందజేత

కొత్తపట్నం : కొత్తపట్నంలోని బాలికల వసతి గృహానికి జివిఆర్ కంపెనీ అధినేత గ్రంధి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూ.10 లక్షల విలువైన వివిధ రకాల వస్తువులు గురువారం అందజేశారు. జివిఆర్ కంపెనీమననూరులో మేనేజర్‌గా పని చేస్తున్న పిన్ని బంగారయ్య సహకారంతో హాస్టల్‌లో బోరు, కరెంటు సౌకర్యం కోసం రూ.1,79,000, సీసీ కెమెరాల ఏర్పాటుకు 34,500, 22 ఫ్యాన్లు, సోలార్ వాటర్ హీటర్ రూ.94000, 50 మంచాలకు రూ. 6,78,000 , వాటర్ ఫిల్టర్ కు రూ. 20, 000 అందజేశారు. ఈ కార్యక్రమంలో పిన్ని బంగారయ్య, పిన్నివెంకటేశ్వర్లు, హాస్టల్ వార్డెన్ అరుణ, చిరంజీవి, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని చాకిరాల రోడ్డులోనున్న వెలిగొండ సాధన ప్రాంగణంలో రా కదిలిరా కార్యక్రమంలో టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి ఎన్నికల సమర శంఖారావం బహిరంగ శుక్రవారం నిర్వహించనున్నారు. అందులో భాగంగా హెలీపాడ్, బహిరంగ సభ వేదికను సిద్ధం చేశారు. కనిగిరి పట్టణం నుంచి బహిరంగ సభ ప్రదేశం వరకు పసుపు జెండాలు, ఫ్లెక్సీలు, తోరణాలు ఏర్పాటు చేశారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, టిడిపి రాష్ట్ర నాయకుడు దామచర్ల సత్య తదితరలుఉ డాక్టర్ ఉగ్రతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. కనిగిరి నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లా, రాష్ట్ర నలుమూలల నుంచి లక్ష మందికి పైగా తరలి రానుండగా తగిన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర, ఏలూరి సాంబశివరావు, దామచర్ల సత్య మాట్లాడుతూ రాష్ట్రంలో కనిగిరి నుంచి ఎన్నికల

శంఖారావాన్ని పూరించేందుకు జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రావటం సంతోషకరమన్నారు. టిడిపి విజయం కనిగిరి నుంచి ప్రారంభమై రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, నాయకులు రాచమల్ల శ్రీనివాసరెడ్డి, ముచ్చుమారి చెంచురెడ్డి, షేక్ ఫిరోజ్ అహ్మద్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, గుడిపాటి ఖాదర్, బుల్ల బాల బాబు, చింతలపూడి తిరుపాలు, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, బాలు ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి :గొట్టిపాటి

గిద్దలూరు : కనిగిరిలో శుక్రవారం నిర్వహిస్తున్న టిడిపి సమర శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ కోరారు. గిద్దలూరు – నంద్యాల రోడ్డులోని లక్ష్మి డైరీ మిల్క్ ప్రాంగణంలో టిడిపి ముఖ్య నాయకులతో టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ సిఎం ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టాడని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని, పిఆర్‌సి అమలు చేస్తామని, అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లకు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చి మోసం చేశారని తెలిపారు. కనిగిరిలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో టిడిపి

మాట్లాడుతున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, రామకష్ణ యాదవ్, బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కౌన్సిలర్ బూనే బోయిన చంద్ర శేఖర్ యాదవ్, నంది శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : కనిగిరిలో గురువారం నిర్వహిస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావం సభను జయప్రదం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు షేక్ మస్తాన్‌వలి, దొంతా వెంకట్రావు గౌడ్ పాల్గొన్నారు.

విశ్వసనీయతకు మారుపేరు జగన్: హనిమిరెడ్డి

పెన్షన్లు పంపిణీ చేస్తున్న వైసిపి ఇన్‌చార్జి హనిమిరెడ్డి

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

వైఎస్సార్ పెన్షన్ రూ.3వేలకు పెంచుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేరుస్తున్నామని, విశ్వసనీయతకు మారు పేరు వైఎస్ జగన్ ప్రభుత్వమని రుజువు చేస్తున్నామని వైసిపి ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్ఆర్ పెన్షన్ పంపిణీ గురువారం నిర్వహించారు. సిఎం జగన్మోహన్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. గత ఎన్నికలకు 2నెలల ముందు వరకూ పెన్షన్ కేవలం రూ.వెయ్యి మాత్రమే ఇచ్చేవారని, వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2,250 చేశామని, ఏడాదికి రూ.250చొప్పున పెంచుకూంటూ ఇప్పుడు రూ.3వేల వరకూ పెంచామని అన్నారు. నెలకు రూ.400కోట్లు మాత్రమే గత ప్రభుత్వంలో సగటున పెన్షన్ల కోసం ఖర్చు చేసేవారని, మన ప్రభుత్వంలో ఇప్పుడు నెలకు రూ.1950కోట్లు ఖర్చు చేస్తున్నామని అన్నారు. వైసిపి అధికారానికి రాకముందు 39లక్షల మంది ఉన్న లబ్దిదారులు ఇప్పుడు 66లక్షలకు చేరిందని అన్నారు. ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని, ఎవ్వరూ ఇబ్బందులు పడకూడదని, ఎప్పుడూ లేని విధంగా వాలంటీర్, సచివాలయ వ్యవస్థను గ్రామస్థాయిలో తీసుక వచ్చామని అన్నారు. ఆదివారమైనా, పండుగైనా సరే ఒకటో తారుఖీన చీక్కటిలోను చిరునవ్వుతో పెన్షన్‌ను ఇంటివద్దే ఇచ్చే పరిస్థితిని తెచ్చారని అన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఈ మార్పును తీసుకురాగలిగామని అన్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సెక్రెటరీ బివి కృష్ణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, ఎంపీడీఓ బ్రహ్మయ్య, తహశీల్దారు రవిబాబు, మాజీ ఎంపీపీ, బల్లికురవ సొసైటీ అధ్యక్షుడు గుర్రం రంగారావు, మద్దినేని అశోక్, గుంటుపల్లి సర్పంచ్ మాదాల కృష్ణకుమారి, శివన్నారాయణ, ఏల్చూరి రవీంద్ర, చెన్నుపల్లి సర్పంచ్ ఏల్చూరు శివ పార్వతి, హరిబాబు, మల్లాయపాలెం సర్పంచ్ రాఘవ, ఎన్‌బి పాడు సర్పంచ్ దూళిపాళ్ల బుల్లిరామయ్య, ఒంగోలు సుబ్బయ్య, కల్లి ప్రసాదరెడ్డి, ఎస్ఎల్ గుడిపాడు సర్పంచ్ పసల అంజలి, నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇప్పల వెంకట సుబ్బారెడ్డి, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, సురేష్, కో ఆప్షన్ సభ్యులు ఎస్‌కె శ్రీనువలి, ఎన్‌బి పాడు వైసిపి నాయకులు కట్టా సుధాకర్ పాల్గొన్నారు.

రేపల్లె : వైఎస్ఆర్ పెన్షన్ కానుకను రూ.3వేలకు పెంచి, నూతన పెన్షన్ల పట్టణంలో గురువారం చేశారు. వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్ నూతన పెన్షన్ల లబ్ధిదారులకు అందజేశారు. సీఎం వైఎస్ జగన్ ఎన్నికల హామీలో పింఛన్ల పెంపు ప్రధానమైనదని అన్నారు. ఇప్పుడు రూ.3వేలు చేయడంతో ఎన్నికల హామీని నెరవేర్చినట్లైందని అన్నారు. ఎన్నికలకు ముందు రూ.2వేలు ఉన్న పెన్షన్ రూ.3వేలు చేసిన ఘనత జగన్‌దేనని అన్నారు. వివక్షత లేకుండా అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. పేదరిక నిర్మూలనకు సంక్షేమ కార్యక్రమాలతో పాటు విద్య, వైద్యానికి ప్రాధాన్యమిచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, మున్సిపల్ చైర్మన్ కట్టా మంగా, వైస్ చైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథ గుప్త, ఎంపీపీ పెనుమాల సుశీల, సుధాహాసనరావు, చదలవాడ శ్రీనివాసరావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు మండలి అంజయ్య, వైస్ ఎంపీపీ రావు నెహ్రూ లక్ష్మి ప్రభాకరరావు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : సిఎం జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.3వేలకు పెంచి పేదలకు ఊరట కలిగించారని జడ్పిటిసి త్రివిధుల ఉదయభాస్కర్ అన్నారు. అద్దేపల్లిలో నూతనంగా పెంచిన పెన్షన్లను అందజేశారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కౌతరపు పిచ్చేయ శాస్త్రి, నాయకులు కుందేటి రమేష్, వేల్పూరి బాలసుబ్రమణ్యం (చిన్నారి), ఎల్లమంద పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : సామాజిక పెన్షన్లు రూ.3వేలకు పెంచిన ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని అప్పికట్ల సచివాలయం వద్ద పెంచిన పెన్షన్లను వైసిపి నాయకులు జి రాజేష్, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ ఖాదర్, జిలానీ పంపిణీ చేశారు.

పెన్షన్ పంపిణీ చేస్తున్న రేపల్లె వైసిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గణేష్

పాఠశాలకు ప్రింటర్ బహుకరిస్తున్న హనుమంతరావు

పాఠశాలకు ప్రింటర్ బహూకరణ

ప్రజాశక్తి - అద్దంకి

పాఠశాలకు దాతలు ఇచ్చిన విలువైన వస్తువులను విద్యార్థులు ఉపయోగించుకోవాలని హెచ్ఎం ఎన్‌సిహెచ్ గురవయ్య అన్నారు. సింగరకొండ రోడ్డులోని కాకానిపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులు సోమేపల్లి హనుమంతరావు తమ కుమార్తె పెండ్లి రోజు సందర్భంగా ప్రింటర్ అండ్ స్కానర్‌ను ప్రధానోపాధ్యాయులకు అందించారు. పాఠశాలకు, విద్యార్థులకు అవసరమైన ఈ ప్రింటర్‌ను జాగ్రత్తగా ఉపయోగించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో ఎంవి సురేష్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

బట్టలు పంపిణీ చేస్తున్న ఆర్‌డిఓ హేలా షారోన్

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి - రేపల్లె

గుమ్మడి నాగయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నూతన ట్టలను పంపిణీ చేశారు. ఆర్డీఓ హేల షారోన్ చేతుల మీదుగా నూతన బట్టలను విద్యార్థులకు అందించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సహకరిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుతున్నారని, వారికి తమ వంతుగా వస్త్రాలు పంపిణీ చేసినట్లు సొసైటీ డైరెక్టర్ జి కుమార్ తెలిపారు. కార్యక్రమంలో పి నాగరాజు, దారం సాంబశివరావు, మంద్రు రత్న ప్రకాష్, ఎ ప్రదీప్, రత్నపాల్, డేనియల్, జీవన్, భాను పాల్గొన్నారు.

టాస్ వేస్తున్న ఎంపీడీఓ లక్ష్మినారాయణ

ఠాగూర్ యువసేన విజయం

ప్రజాశక్తి - కారంచేడు

స్థానిక రామానాయుడు స్టేడియంలో జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో మండలంలోని దగ్గుబాడుకు చెందిన ఠాగూర్ యువసేన టీం విజయం సాధించారు. గురువారం జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో దగ్గుబాడుకి చెందిన వడ్డెపాలెం టీమ్, ఠాగూర్ యువసేన టీమ్ పోటీపడ్డాయి. ఈ పోటీల్లో ఠాగూర్ యువసేన క్రికెట్ టీం విజయం సాధించినట్లుగా అధికారులు తెలిపారు. ఈ టీం కెప్టెన్‌గా ఎన్ఎస్‌కె సలీం భాష వ్యవహరించారు. ముందుగా ఎంపీడీఓ లక్ష్మీ నారాయణ టాస్ వేసి ఆట ప్రారంభించారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఆర్ రమేష్ బాబు, దగ్గుబాడు పంచాయతీ కార్యదర్శి జోష్ణ పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి అద్దంకి

మండల పరిషత్ కార్యాలయం నందు నూతన పెన్షన్ పెంపు, నూతనంగా మంజూరైన పెన్షన్లు లబ్ధి దారులకు పంపిణీ నేడు ప్రారంభం అవుతుందని ఎంపిడిఓ తెలిపారు. వైసిపి ఇంఛార్జి పానెం హనిమిరెడ్డి హాజరవు తారని, ఎంపీటీసీలు, సర్పంచులు హాజరుకావాలని కోరారు.

ఘనంగా బ్రెయిలీ జయంతి

ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న పాఠశాల హెచ్ఎం లలితకుమారి

ప్రజాశక్తి - పంగులూరు

అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు స్థానిక భవితా కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఎంపిపి పాఠశాల హెచ్ఎం బి లలితకుమారి మాట్లాడుతూ అంధులు కూడా చక్కగా చదువుకొనడానికి ఆరు చుక్కల లిపిని కనుగొన్న మహాను భావుడని వివరించారు. ఎస్‌కె మస్తాన్‌వలి మాట్లాడుతూ అంధులు దేనిలో తక్కువ కాదని, కంటితో చూడలేక పోయిన మనోనేత్రంతో చూడగలరని అన్నారు. పిల్లలకు టాబ్‌లు కె దిలీప్, డి హేమ పంపిణీ చేశారు. ఐఇఆర్పిలు పి యోహన్, టి అరుణ, ఆయా కె కల్పన పాల్గొన్నారు.

బాపట్ల రూరల్ : ప్రపంచంలో అందుల వెలుగు దివిటీ లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు మండలంలోని మూలపాలేంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జనసేన దివ్యాం గుల జనసైనికుడు గోగన అదిశేషు అంధుల చేత కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. దివ్యాంగుల్లో భాగమైన అంధుల లిపిని కనిపెట్టి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీ యుడు బెయిలీ అన్నారు. ఆయన పుట్టిన రోజు అంధుల దినోత్సవం అన్నారు. కంది వెంకటరెడ్డి, తిమ్మరిశెట్టి మురళి, జయప్రకాష్, శాంతి పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అద్దేపల్లిలోని భవిత కేంద్రం నందు లూయిస్ బ్రెయిలీ జన్మదినం ఘనంగా జరిపారు. అందుల జీవితాల్లో వెలుగును నింపిన మహోన్నత వ్యక్తి బ్రెయిలీ అని భవిత టీచర్ మేరీ కొనియాడారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు దుస్తులు, దుప్పట్లు, టవల్స్, బిస్కెట్లు అందజేశారు. కంటి చూపు లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి సన్మానించారు. ఎంపీపీఎస్ పాఠశాల, బీఆర్ పాఠశాల ఉపాధ్యాయులచే లాప్‌టాప్, స్కేతస్కోప్, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా అందజేశారు.

భట్టిప్రోలులో అంధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న హెచ్ఎం

ఆరోగ్య కేంద్రంలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి - పంగులూరు

కుర్చీలాట ఆడుతున్న పిహెచ్‌సి మహిళా సిబ్బంది

నిరంతరం రోగులు, ఇంజక్షన్లు, మందులతో సతమ తమయ్యే ఆరోగ్య సిబ్బంది మినీ సంక్రాంతి సంబరాలు ఆరోగ్య కేంద్రంలో జరిపి ప్రత్యేకతను చాటుకున్నారు. స్థానిక ప్రాథమి క ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, 108, 104సిబ్బంది ఉత్సాహంగా ఆనందంతో ఆటలు ఆడారు. వైద్యాధి కారులు కె శివచెన్నయ్య, కె బాల రాజేశ్వరి మాట్లాడుతూ నిరంతరం పని ఒత్తిడితో సతమతం అయ్యే సిబ్బంది ఇలాంటి పండుగ సంబరాలు జరుపుకోవడం వల్ల కొంత మానసిక ప్రశాంతత నెలకొంటుందని అన్నా రు. పురుషుల పరుగు పందెంలో 104 డేటా ఎంట్రీ ఆపరేటర్ కేస నపల్లి జాషువా మొదటి బహు మతి సాధించగా, లెమన్ స్పూన్ పోటీలో ఆశా వర్కర్ కె తేజ ప్రథమ, కళ్ళంవారిపాలెం సిహెచ్ ఓ ఎం శిరీష ద్వితీయ బహుమతి సాధించారు. మ్యూజికల్ చైర్స్ పోటీలో ఆశా వర్కర్ ఎం విజయలక్ష్మి ప్రథమ, కె తేజ ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు అధికారులు బహుమతులు అందజేశారు. సిహెచ్ఓ భారతి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, సూపర్వైజర్లు హరిబాబు, మదర్ షా పాల్గొన్నారు.

బైండోవర్ కేసులు నమోదు చేస్తున్న పోలీసులు

రాజకీయ నాయకులపై బైండోవర్

ప్రజాశక్తి - పంగులూరు

వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి గొడవలు, దౌర్జన్యాలు జరక్కుండా ఉండేందుకు వివిధ పార్టీలకు చెందిన 500మంది గ్రామస్థాయి రాజకీయ నాయకులపై బైండోవర్ కేసులు పెట్టేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్దకు నాయకులందరినీ పిలిపించారు. వారిపై బైండోవర్ పెట్టారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో గత ఎన్నికల సందర్భంగా గొడవలు జరిగాయి. తరువాత కేసులు పెట్టుకోవటం, పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగటం జరిగింది. రానున్న ఎన్నికల్లో అలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు, ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా కేసులు పెడుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఒక్కో గ్రామానికి 20నుండి 30మంది వరకు నాయకులపై కేసులు పెట్టారు. బైండోవర్ చేయబోయే నాయకులకు పోలీసులు బుధవారమే సమాచారం అందించారు. తహశీల్దారు కార్యాలయం వద్దనే కౌంటర్ పెట్టి కేసులు పెట్టారు. బైండోవర్ చేసిన వారిలో గ్రామాల్లోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి నాయకులు ఇద్దరూ ఉన్నారు. గ్రామాల్లో ప్రశాంతమైన వాతావరణం ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో ఎన్నికల సమయంలో అనేక గ్రామాల్లో గర్షణలు చోటు చేసుకున్న నేపథ్యంలో రాజకీయ కక్షలకు తావులేకుండా ఆయా గ్రాయాల్లో ఇరు పార్టీల నాయకులు బాధ్యత తీసుకుని ఘర్షణ వాతావరణం నివారించాలని సూచించారు. గ్రామాల్లో జరిగే ఘటనలను పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికలను సాకుగా చూపి నాయకులపై బైండోవర్ కేసులు పెట్టడం సరైంది కాదని, ఇది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం చేసిన కుట్రని, ఎన్నికల్లో ఏదో విధంగా విజయం సాధించాలనే ఆలోచనతో ఇలా చేస్తున్నారని, బైండవర్‌లో ఉన్న పలువురు నాయకులు ఆరోపించారు.

జగన్ అసమర్థత వల్లే ప్రజల్లో తిరుగుబాటు

●వైసిపికి గుడ్ బై చెపుతున్న ఎమ్మెల్యేలు, ఎంపీలు ●టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న జగన్ ప్రభుత్వంపై ప్రజల నుంచి తిరుగుబాటు మొదలైందని, అసమర్థ, అరాచక రాజకీయంపై సొంత పార్టీ నేతల అసమ్మతి గళం వినిపిస్తున్నారని టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంపై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో సైతం నమ్మకం కోల్పోయారని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అరాచకం, దౌర్జన్యం, దోపిడి తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రజలంతా జగనాసుర పాలనను అంతమొందించాలనే పట్టుదలతో ఉన్నారని పేర్కొన్నారు. ఐదేళ్లు జగన్‌ను నమ్మి మోసపోయామని ఆయన వెంట నడిచిన ఎమ్మెల్యేలే చెప్పడం దుష్ట పాలనకు నిదర్శనం అన్నారు. 2024అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యేలే వైసీపీకి గుడ్ బై చెపుతుండడటం ఇందుకు నిదర్శనమని అన్నారు. వైసిపి ఎంపీలు తమ రాజకీయ భవితవ్యం ఎలా ఉంటుందో వారికే అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని అన్నారు. జగన్‌రెడ్డిని నమ్ముకుంటే రాజకీయ భవిష్యత్తు అంధకారమేనని భావించి జెండా మారుస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థుల్లోనూ ఓటమి భయం పట్టుకుందని అన్నారు. ఇప్పటి వరకు 38మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ప్రజలకు భయపడి సొంత నియోజకవర్గంలో పోటీ చేసేందుకు సిద్ధంగా లేరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే భయంతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే మరో 50 మంది అభ్యర్థులు పార్టీ మారే ఆలోచనలో ఉన్నారని అన్నారు. ఈనెల 5న కనిగిరిలో జరిగే టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు.

చంద్రబాబు పర్యటనపై పోలీసులతో మాట్లాడుతున్న ఏలూరి

జగనన్న కాలనీ లేఔట్ పరిశీలిస్తున్న ఎంపిడిఒ చంద్రశేఖర్

జగనన్న లేఔట్ పరిశీలన

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక జగనన్న కాలనీలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి లబ్ధిదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎంపీడీఒ గుమ్మా చంద్రశేఖర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలోని అతిపెద్ద లేవుట్‌గా ఉన్న భట్టిప్రోలులో త్రాగునీరు, వీధిలైట్లు, రహదారులు సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. తక్షణమే పరిష్కరించాలని కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం ఎంపీడీఒ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎంపిడిఒ పంచాయతీ రాజ్, గృహ నిర్మాణ శాఖ అధికారులతో కలిసి కాలనీని సందర్శించారు. వీధి దీపాలు కూడా లేవని తెలిపారు. రహదారి కూడా గుంతలు ఏర్పడడంతో గృహ నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ తరలించుకోలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. స్వయంగా కాలనీలో పరిశీలించిన ఎంపీడీఒ ఇక్కడ నెలకొన్న సమస్యలను రెండు, మూడు రోజుల్లో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ రామచంద్రరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ సౌమ్య రేవతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల నిరసన దీక్షలు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక పంచాయితీ పారిశుధ్య కార్మికుల నిరసన 13వ రోజుకు చేరుకుంది. నాలుగు నెలలు జీతాలు ఇవ్వాలని కోరుతూ నిరసన దీక్షలు చేస్తున్న ప్రభుత్వ అధికారులు పట్టించుకోవటం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయితీ కార్యదర్శి నాగయ్య కార్మికులను చర్చకు పిలిచి మూడు నెలల జీతాలు మూడు రోజుల్లో చెల్లిస్తామని, 12వ తేదీలోపు జీతాలు ఇస్తామని, పనిలోకి రండని కోరారు. వేతనాలు ఇవ్వకుండా పనిలోకి రావడం కుదరదని పంచాయతి కార్మికులు అంగీకరించక పోవటంతో చర్చలు విఫలం అయ్యాయి. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న తమకు వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. చర్చలలో సిఐటియు కార్యదర్శి నాగండ్ల వెంకటరావు, జిల్లా సహాయ కార్యదర్శి జి ప్రతాప్ కుమార్, పిల్లి వెంకటేశ్వర్లు, కాలేబు పోలయ్య, జకరయ్య పాల్గొన్నారు.

మద్యం అక్రమ నిల్వలు స్వాధీనం

ప్రజాశక్తి - చీరాల

అక్రమంగా మద్యం నిల్వచేసి అమ్మకాలు జరుపుతున్న ఓ మహిళను ఈపురిపాలెం ఎస్ఐ జనార్ధన్ గురువారం అరెస్టు చేశారు. మండలంలోని గవినివారిపాలెంకు చెందిన ఎనుముల సుబ్బాయమ్మ విజయలక్ష్మి పురం గ్రామంలో మద్యం సీసాలను అక్రమంగా నిలువచేసి అమ్మకాలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో తనిఖీల నిర్వహించి ఆమెను అదుపులకు తీసుకున్నట్లు తెలిపారు. ఆమె వద్ద నుండి 15మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవకాశం ఇవ్వండి.. రుణం తీర్చుకుంటా

వైసిపి ఇంచార్జి పానెం హనిమిరెడ్డి

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను సంపూర్ణంగా అర్థం చేసుకొని తగిన విశ్లేషణలతోనే జగన్మోహన్‌రెడ్డి తనకు బాధ్యత అప్పగించారని, అందుకు జగన్మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటానని వైసీపీ ఇన్చార్జ్ పానెం హనిమిరెడ్డి అన్నారు. గత ప్రభుత్వంలో బల్లికురవ మండలంలో పింఛన్లు కింద నెలకు రూ.69లక్షలు ఖర్చు చేసే వారిని, ఇప్పుడు నెలకు రూ.2.40కోట్లు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రతి ఇంటికి లబ్ధి చేకూర్చిన ఘనత వైసిపి ప్రభుత్వానిదని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎన్‌టిఆర్, వైఎస్ఆర్ తర్వాత అంత గుర్తింపు, ఆదరణ ఉన్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి అని కొనియాడారు. తాను కొత్త వ్యక్తినైనా మీటింగులకు రెండు, మూడు గంటలు ఆలస్యంగా వస్తున్నా కూడా ప్రజలు, కార్యకర్తలు నొచ్చుకోకుండా తనను ఆదరిస్తున్న తీరుకు రుణపడి ఉంటానని అన్నారు. ఒక్కసారి తనకు అవకాశం ఇస్తే ప్రజల రుణం కచ్చితంగా తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. కులాలు, మతాలకు తావు లేకుండా, గ్రూపులకు, కుమ్ములాటకు చోటు లేకుండా ఐక్యంగా 2024ఎన్నికలను ఎదుర్కొందామని అన్నారు. 175కు 175లో భాగంగా అద్దంకి సీటును గెలిచి జగన్‌కు కానుకగా ఇద్దామని అన్నారు. జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి సురేష్, జడ్పిటిసి చింతల అంజలి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ గుర్రం రంగారావు, ఏల్చూరు రవీంద్రతోపాటు స్పెషలాఫీసర్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీఒ బ్రహ్మయ్య, తహశీల్దారు రవిబాబు, హనుమంతరావు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న వైసిపి ఇన్‌చార్జి హనిమిరెడ్డి

శ్రీ గౌతమి విద్యార్థుల ఘన విజయం

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

రాష్ట్రస్థాయి పోటీల్లో స్థానిక శ్రీ గౌతమి జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఘన విజయం సాధించారు. డిసెంబర్ 30, 31తేదీల్లో ప్రకాశం జిల్లా పేర్లమెట్ట జడ్పీ స్కూల్ నందు 42వ సబ్ జూనియర్ అండర్ 17రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 17జిల్లాల నుండి బాల బాలికలు పాల్గొనగా బాపట్ల బాలుర జట్టు విజయ నగరంపై 2-0 తేడాతో గెలిచి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ టీంలో స్థానిక శ్రీ గౌతమి జూనియర్ కాలేజీ చెందిన విద్యార్థులు ఎస్ అనిల్ కుమార్, జీ వినయ్ కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానాన్ని సాధించారు. కాలేజీలో గురువారం సభలో కాలేజీ చైర్మన్ ఎం వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ ఎస్‌కె మోబిన్ విద్యార్థులను అభినందించారు. ఈ విజయం సాధించడానికి జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ ఐ బాబురావు, వర్కింగ్ ప్రెసిడెంట్ పవని భాను చంద్ర మూర్తి, కార్యదర్శి పిల్లి సురేంద్ర కషిని ప్రశంసించారు.

గెలుపొందిన విద్యార్థులకు అభినందనలు

వన సమ్మేళనమే 'నాగసూరి నక్షత్ర వనం'

ప్రజాశక్తి - అద్దంకి

ఆరు రకాల వన సమ్మేళనమే నాగసూరి నక్షత్ర వనమని అటవీ శాఖ జిల్లా అధికారి ఎల్ భీమయ్య అన్నారు. పట్టణ సమీపంలోని వేలమూరిపాడు వెళ్లే రహదారిలో ఆంజనేయులు స్మారకార్థం ఆయన కుమారుడు శివప్రసాద్ నక్షత్ర వనం ఏర్పాటు చేశారు. ఎంపీడీఒ దేవసేన కుమారి, ట్రీ ఫౌండేషన్ ఇండియా జిల్లా సమన్వయకర్త చంద్రారెడ్డి ఈ వనాన్ని ఆయన సందర్శించారు. నక్షత్ర వనం, రాశి వనం, నవగ్రహ వనం, వినాయక పత్రి వనం, శివ పంచాయతన సప్తఋషి వనంలో ఉండాల్సిన అన్ని రకాల మొక్కలు ఉన్నట్లు తెలిపారు. అంతరించిపోతున్న జాతి మొక్కలను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎంపీడీఒ దేవసేన కుమారి మాట్లాడుతూ చాలా అరుదైన మొక్కలను నాగసూరి వనంలో చూస్తున్నట్లు తెలిపారు. నిర్వాహకులు నాగ సూరి శివప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి స్మారకర్థం వనం ఏర్పాటు చేశానన్నారు. 60సెంట్లు విస్తీర్ణంలో ఔషధ మొక్కలను కూడా నాటినట్లు తెలిపారు. లవంగ, తులసి అనే ఔషధ మొక్కతో జలుబు, దగ్గు నియంత్రణ సాధ్యపడుతుందని అన్నారు. కార్తీక మాసంలో ఎంతోమంది మహిళలు వనంలోని మొక్కలకు పూజలు చేసి, దీపారాధన కూడా చేసినట్లు తెలిపారు.

నక్షత్రవనం పరిశీలిస్తున్న ఎఫ్‌డిఒ ఎల్ భీమయ్య

సిఆర్‌పిలకు వివరిస్తున్న రిసోర్స్ పర్సన్ వెంకట్రావు

సిఆర్పీలకు శిక్షణ

ప్రజాశక్తి - సంతమాగులూరు

గ్రామీణ ప్రాంతాలలో పేదరిక నిర్మూలనకు మహిళలకు ప్రధానమంత్రి నరేంద్ర మోది లక్పతి దీ దీ (మహిళలను లక్షాధికారులను చేయుట) పథకం ప్రవేశపెట్టారని వెలుగు రిసోర్స్ పర్సన్ ఎస్ వెంకట్రావు తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవనంలో సిఆర్పిలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. రెండు సంవత్సరాలు దాటిన స్వయం సహాయక సంఘాల్లోని నిరుపేద మహిళలను గుర్తించి వారికి సుస్థిరమైన జీవనోపాదులు కల్పించాల్సి ఉందన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, వెనుకబడిన వారిని గుర్తించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో స్త్రీ నిధి మేనేజర్ నాగ శంకర్, వెలుగు ఎపిఎం దుడ్డు మస్తానరావు పాల్గొన్నారు.

రిటైర్డు హెచ్‌ఎం కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళి

విశ్రాంత హెచ్‌ఎం కృష్ణారెడ్డికి నివాళి

ప్రజాశక్తి - చీరాల

స్థానిక విటల్ నగర్‌లోని ఎస్‌ఏఆర్‌ఆర్‌ఎం హై స్కూల్లో హెచ్‌ఎంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఎం కృష్ణారెడ్డి మృతి చెందడంతో హైస్కూల్లో ఆయన చిత్రపటానికి గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కె వీరాంజనేయులు మాట్లాడుతూ 1980లో పాఠశాలను స్థాపించిన నాటి నుండి హెడ్మాస్టర్‌గా పనిచేస్తు 2004లో ఉద్యోగ విరమణ పొందిన కృష్ణారెడ్డి విద్యార్థులకు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు టీ నాగేశ్వరరావు, కె అంజిరెడ్డి, పి శ్రీనివాసరావు, రామిరెడ్డి, సుధారాణి, మీనా, అనూష, సుధామణి పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న సర్పంచి రేణుకబాలకోటేశ్వరరావు

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

మండలంలోని సింగరకొండ వద్ద ఉన్న వృద్ధుల ఆశ్రమంలోని 50మంది వృద్ధులకు మాల మహానాడు ఆధ్వర్యంలో దుప్పట్లు, పండ్లు గురువారం పంపిణీ చేశారు. యద్దనపూడి సర్పంచ్ వలేరు రేణుక బాలకోటేశ్వరావు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు అధ్యక్షుడు అంకం కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏటువంటి ఆశ్రయం లేని వృద్ధులకు చలి కాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. దాత, సర్పంచిని అభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, జ్యోతి, పార్ధసారథి, నూతలపాటి సురేష్, పోలయ్య, వెంకయ్య పాల్గొన్నారు.

నేలపై పడుకొని..
అంగన్‌వాడీల నిరసన

24వ రోజుకు చేరిన సమ్మె

ప్రజాశక్తి-చీరాల

అంగవాడీలు సమ్మెలో భాగంగా గురువారం చీరాలలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నేలపై పడుకొని గురువారం నిరసన తెలియజేశారు. సమ్మె గురువారం 24వ రోజుకు చేరుకుంది. సిఐటియు నాయకులు ఎం.వసంతరావు, అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా కార్యదర్శి పి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తోందన్నారు. శాంతియుతంగా, సామరస్యంగా పోరాటం చేస్తున్న అంగన్వాడీలను అరెస్టులు నాటి.. నిర్బంధం ప్రయోగిస్తోంన్నారు. ఈ విధానం మానుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమం ఉధతం చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పి.ప్రమీల, జి.సుజీవన, ఏ.బ్యూలా, శిరీష, సులోచన పాల్గొన్నారు.

బాపట్లలో వినూత్న నిరసన

బాపట్ల: విజయవాడలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావమ్మను పోలీసులు కొట్టి గాయపరచడాన్ని నిరసిస్తూ గురువారం బాపట్లలో అంగన్‌వాడీలు దీక్షా శిబిరంలో పడుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పట్ల అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈ నెల 6 నుండి 24 గంటల నిరాహార దీక్షను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు శైలశ్రీ, హేమమాలిని, కుమారి, లత, గీత, శ్రీలత పాల్గొన్నారు.

భిక్షాటన చేసి నిరసన

పదో రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం పదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా చీరాలలో మున్సిపల్ కార్మికులు గురువారం పట్టణంలో భిక్షాటన చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు, ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ గురువారం నిర్వహించిన భిక్షాటన ద్వారా రూ.15 వేలు సేకరించినట్లు తెలియజేశారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు యుటిఎఫ్ జిల్లా నాయకులు ఎస్.కె.జానీబాషా, కుర్రా శ్రీనివాసరావు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎన్.బాబురావు. బి.సాంయేల్, ఏ.బాబురావు, కోటిదాసు, ఎమ్.అయ్యపరెడ్డి, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు నూతలపాటి రాజు, డొక్కా మాల్యాద్రి, గౌడపేరు మేరమ్మ, మానికల శంకర్, బడుగు కుమారి,

ఒంగోలులో పొర్లుదండాలతో నిరసన

చీరాలలో భిక్షాటన చేస్తూ నిరసన

గూడూరు కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

పొర్లుదండాలతో నిరసన

ఒంగోలు సబర్బన్: మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎపి మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారానికి పదోరోజుకు చేరింది. పదో రోజు సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికులు పొర్లుదండాలు పెట్టి నిరసన తెలిపారు. సమ్మెకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, టిడిపి కార్పొరేటర్లు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, బాలకృష్ణ, టి విజయమ్మ, కె సామ్రాజ్యం, నగర కార్యదర్శి యు కుమారి పాల్గొన్నారు. సమ్మెకు మద్దతు తెలిపిన వారిలో టిడిపి కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, మస్తానమ్మ, తిప్పరమల్లి రవితేజ, అంబూరి శ్రీనివాస్ ఉన్నారు.

సిఎంను కలిసే అవకాశం..
వైసిపి ఎమ్మెల్యేలకే లేదు..

- మరి ప్రజలు ఆయనను చూసి ఎలా ఓటేస్తారు.?
- కొండపి ఎమ్మెల్యే డాక్టర్ స్వామి

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్రంలో ముఖ్యమంత్రిని కలిసే అవకాశం వైసీపీ ఎమ్మెల్యేలకే లేదని, అలాంటప్పుడు కొండపి ప్రజలు ఆయనను చూసి ఓటేయాలని మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడటం సిగ్గుచేటని కొండపి ఎమ్మెల్యే స్వామి అన్నారు. గురువారం రాత్రి శింగరాయకొండలోని బుంగబావి సెంటర్లో 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొని.. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్వామి మాట్లాడారు. మార్కాపురంను జిల్లా చేయకుండా అక్కడి ప్రజలను మంత్రి సురేష్ మోసం చేశారని ఆరోపించారు. అక్కడ చెంచు గిరిజనులను సైతం మోసం చేసిన ఘనత మంత్రిదేనన్నారు. ఎమ్మెల్యే వెంట కూనపురెడ్డి వెంకటసుబ్బారావు, షేక్ అబ్దుల్ సుబాహన్, షేక్ సంబానీభాషా, మించల బ్రహ్మయ్య, జనసేన నాయకులు అడుసుమల్లి సుధాకర్, తెలుగు యువత అధ్యక్షుడు షేక్ సనావుల్లా పాల్గొన్నారు.

'అన్నా'కు అధిష్టానం నుంచి పిలుపు

ప్రజాశక్తి-గిద్దలూరు: స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు వైసీపీ అధిష్టానం నుండి పిలుపువచ్చింది. తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో ఈ నెల ఐదున కలవమని సమాచారం అందించారు.

అయోమయంలో ఒంగోలు వైసీపీ శ్రేణులు

హైదరాబాద్‌లో
బాలినేనిని కలిసేందుకు
సిద్ధమైన కార్పొరేటర్లు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులో వైసీపీ క్యాడర్ అయోమయంలో పడింది. ఒంగోలు సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గిద్దలూరు నుంచి పోటీ చేస్తారని పార్టీ అధిష్టానం సంకేతాలు ఇస్తున్న నేపథ్యంలో ఒంగోలులో వైసీపీ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అనేక దశాబ్దాలుగా బాలినేని శ్రీనివాసరెడ్డిని అంటిపెట్టుకొని ఉన్న వైసీపీ క్యాడర్ ఎటు వెళ్లాలో అర్థం కాక డైలమాలో ఉంది. ఒంగోలులో అందరూ సపోర్ట్ చేస్తేనే తాను పోటీ చేస్తానని, లేకుంటే చేయనని ఇటీవల బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో నగరానికి చెందిన వైసిపి కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసి ఆయనకు మద్దతు తెలిపారు. ఆయన వెంట ఉంటామని, రానున్న ఎన్నికల్లో ఆయనను గెలిపిస్తామని ప్రతినబూనారు. బాలినేని శ్రీనివాసరెడ్డి కూడా గత అనేక సందర్భాల్లో తాను ఒంగోలు నుంచే పోటీ చేస్తానని ప్రకటించారు. తాను నియోజకవర్గాన్ని వదిలి వెళ్తానని జరుగుతున్న ప్రచారాన్ని ఆయన పలుమార్లు ఖండించారు. అయితే ఇప్పుడు వైసీపీ అధిష్టానం ఆయనను గిద్దలూరు పంపిస్తున్నట్లు సంకేతాలు పంపుతోంది. ఈ నేపథ్యంలో ఒంగోలులో వైసీపీ నాయకులు తమ భవితవ్యంపై చర్చించుకుంటున్నారు. నగర మేయర్ గంగాడ సుజాత ఆధ్వర్యంలో పలువురు వైసీపీ కార్పొరేటర్లు శుక్రవారం హైదరాబాద్ వెళ్లి బాలినేని శ్రీనివాసరెడ్డిని కలవాలని నిర్ణయించుకున్నారు. బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసేందుకు అందరూ కలిసిరావాలని అధికార పార్టీ కార్పొరేటర్లకు మేయర్ గంగాడ సుజాత సమాచారం పంపారు. మేయర్ సూచన మేరకు హైదరాబాద్ లేదా విజయవాడ వెళ్లి బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసేందుకు అధికార పార్టీ కార్పొరేటర్లు సిద్ధమవుతున్నారు. అదే బాటలో నగరానికి చెందిన పలువురు వైసిపి నాయకులు కూడా పయనమవుతున్నట్లు సమాచారం.

కుటుంబసభ్యులతో నిరసన

16వ రోజుకు చేరిన 'సమగ్ర' ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-బాపట్ల

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె బాపట్లలో 16వ రోజుకు చేరింది. గురువారం సమగ్ర శిక్ష ఉద్యోగులు కుటుంబ సభ్యులతో సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష అభియాన్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు టి మాణిక్య రావు మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు అసిస్టెంట్ ఏఎంవో బి.మోజేస్, ఉపాధ్యాయ సంఘం నాయకులు తట్టపర్తి సుబ్బారావు సంఘీభావం తెలిపారు.

బాపట్లలో సమగ్ర ఉద్యోగుల నిరసన

ఒంగోలులో నిరసన

ఒంగోలు కలెక్టరేట్: సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఒంగోలు కలెక్టరేట్ వద్ద జరుగుతున్న నిరవధిక సమ్మె 16వ రోజుకి చేరుకుంది. గురువారం కుటుంబ సభ్యులతో ఉద్యోగులు నిరసన తెలిపారు. జెఎసి నాయకులు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్ట్‌లో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు హెచ్ ఆర్ పాలసీ, ఎంటిఎస్‌ను అమలు చేయాలన్నారు. రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ సిఆర్‌టిల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయటం మహిళలను కించపరచటమేనన్నారు. ఎస్‌పిడి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవోలను అమలు చేస్తే విధులలో చేరటానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. సమ్మె కార్యక్రమంలో జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు, ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, సభ్యులు మధు, నరసింహం, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఒంగోలులో..

మంత్రి పర్యటన
మొదటి రోజే
గ్రూపుల పోరుతో ఇబ్బందులు

- బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఆఫీస్ వద్దకు వస్తారని ఏర్పాట్లు
- బొకే సైతం తీసుకోకుండా వెళ్లిపోయిన మంత్రి
- జరుగుమల్లిలోనూ గ్రూపుల మధ్య రచ్చ

మంత్రి ముందే వాదనలు చేసుకుంటున్న నాయకులు

ప్రజాశక్తి-శింగరాయకొండ

రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ కొండపి వైసిపి ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టాక.. మొదటిసారి గురువారం నాడు శింగరాయకొండ, జరుగుమల్లి మండలాలకు పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. రెండు మండలాల్లో వైసీపీలో ఉన్న గ్రూపు విభేదాలు మంత్రికి తలనొప్పిగా మారాయి. శింగరాయకొండ మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షులు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి కార్యాలయం వద్ద.. మంత్రి వస్తున్నారని భారీగా జన సమీకరణ చేసి ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారి వద్ద స్వాగతం పలికేందుకు భారీగా అక్కడికి చేరుకున్నారు. అక్కడ మంత్రి సురేష్‌కు శాలువాలు కప్పి బొకేలు ఇస్తున్న సమయంలో ఆయన అక్కడ తిరస్కరించారు. డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి ఇచ్చేందుకు ప్రయత్నం చేసినా 'ఇక్కడ కాదు అక్కడికి రండి' అంటూ చెప్పి వెళ్లారు. మంత్రి పట్టణంలోకి వచ్చినప్పటికీ డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి కార్యాలయం వద్ద ఏర్పాట్లుచేసిన దగ్గరకు కూడా రాకుండా నేరుగా వెళ్లిపోయారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల, వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి వెళ్లాలని ఏర్పాట్లు చేసినా.. నేరుగా మండల పరిషత్ కార్యాలయం వరకు వెళ్లారు. అక్కడ నుంచి నేరుగా మార్కెట్ కమిటీకి వెళ్లి నేరుగా జరుగుమల్లి పర్యటనకు వెళ్లారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు డాక్టర్ బత్తుల అశోక్ కుమార్ రెడ్డి కార్యాలయం వద్ద మండలంలోని నాయకులంతా ఎదురు చూసినప్పటికీ మంత్రి రాకపోవడంతో ఈ నాయకులంతా ఇంత మందిని తీసుకొని మంత్రి కోసం ఘన స్వాగతం పలికేందుకు వెళితే బొకే కూడా తీసుకోకపోవడం బాధాకరంగా ఉందని ఆయన వర్గం ముఖ్య నాయకులు గుసగుసలాడుకుంటున్నారు. ఇది జరిగిన తర్వాత జరుగుమల్లి మండలంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి హాజరుకాగా అక్కడ ఉన్న గ్రూపులు కూడా ఒక్కసారిగా సభా వేదిక మీదకు వెళ్లి వాదోపవాదనకు దిగారు. జెసిఎస్ కన్వీనర్ రామచంద్రరావు ద్వారా పెన్షన్ల పంపిణీ చేపించాలని అక్కడ ఉన్న నాయకులు డిమాండ్ చేశారు. దానికి కుదరదని చెప్పడంతో వేదిక మీదే వాగ్వివాదం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాల వారికీ నచ్చజెప్పాక మంత్రి సురేష్ పైకి లేచి రెండు గ్రూపుల వారికీ సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఎంతసేపటికీ రెండు గ్రూపులూ మాట వినకపోవడంతో పోలీసులు అక్కడి నుంచి బయటకు పంపారు.